# విశ్వపతి

కథా నిలయం
52335
శ్రీకాకుళం

"విశ్వపతి యెవరు?"

"సక్కుబాయి మొగుడు."

"నేనడిగేది మీ కర్థంగాలేదు."

"అర్థమైంది.

"యేది? ఇంటిగేటు పక్కన పాలరాతిమీద విశ్వపతి అనే గిల్ట్ అక్షరాలు ఫలకానికెంతో అందమిచ్చాయి. అది మీ మామగారిపేరా అనితెలుసుకుందామని అడిగితే మీ ఆయన పేరా? అదే యెందుకు చెక్కించారు? తాతగారిపేరా? అని అడిగాడు."

"అదంతా తెలిసే హాస్యమాడాను. మీరు వూహించిన దంతా కరక్టే."

"తలకు రంగు వేస్తారా?"

'వెయ్యకపోతే నల్లగా వుంటుందా? బొగ్గు రంగులో వుంటుందా? ఒక్క వెంట్రుకా నెరవదా?'

'అన్నిటికీ అలా సమాధాన మిస్తారేం?'

"తెలిసే అడుగుతూంటే అలాయివ్వాల్సి వస్తుంది మరి. వేశాను, వేస్తాను, వేసెదను, అని అన్సరుంటుంది పాయింట్ చెప్పాలా?"

"పక్కన చిన్న గోడపక్కగా నిలబడి యీ డైలాగ్ వింటున్న రంజీత కిలకిలా నవ్వింది.

"కరివేపాకు కావాలని అడిగితీసికెళ్తే సరిపోలా" అన్నది." స్వభావం సక్కుబాయి మొగుడి స్వభావం వంటిదని శ్యామల అలా హాస్యాలాడుతుంది. మీకు తెలియదా? ఇవాళ మాచెట్టు కరివేపాకు తీసికెళ్ళండి." అని కోసి కట్టతెచ్చి గోడ మీదిగా అందించింది. రమణి అందుకుని వెళ్ళిపోయింది.

గబగబా వంట గానిచ్చింది శ్యామల ఇరుగు పొరుగు అమ్మాయిలు, మాటనీకెళ్ళి వెల్తురుండగా వచ్చేద్దామని హెచ్చరించి వెళ్లారు.

విశ్వపతి వచ్చాడు. "మాఅమ్మకు ఒకవేపు పక్షవాత మొచ్చి కాలూచేయీ పడిపోయినాయట మన పక్కింటిరామం పాఠశాలకి ఫోన్ చేశాడు. నువుమావూరు నడచి వెళ్ళక్కర్లేదు.

'మీరు రారా?

"నాకు శలవులేదు. మరోపి వ్ప్నపాల్లేడు. వుంటేఛార్జి

యిచ్చి వచ్చేసేవాడినే. తయారుకా."

భోజనం చేస్తురూ? అని పీట విస్తర్రీ మంచినీళ్ళగ్లాసూ మరచెంబు పక్కనుంచింది.

'నువ్వు వెళ్లు, నే పెట్టుకు తింటాలే, నీపాతివ్రత్యాతికి భంగం రాదు. రామం తనభార్యకోసం బండిపంపాడు. బండితో తల్లీపిల్లాడూ తమ్ముడూ తోడుంటారు. నీకు భయం లేదు.

నా పాతివ్రత్యం యెప్పుడో కడిగేశారు మీరంతా, మధు బడినుంచి రావద్దూ? యెక్కడి కెళ్లిందని అడగడూ? అన్నది నిలబడి.

'నే సద్ది చెప్తాలే. ఆలస్య మౌతున్నాది.

నేవెళ్లనండి. మీవదిన పోయింది. ఆడపిల్లలిద్దరూ అత్తారిళ్ల కెళ్లారు. ఇంటిదగ్గర మీ అన్నగారొక్కరే వున్నారు. వంటమనిషిని పెట్టుకోమని కబురంపండి. అయినాయిన్నాళ్లూ మడి మైలలు పాటించననీ, చెంబుపట్టుకుని బహిర్భూమికెళ్ళి తిరిగివస్తూ చెంబుతిరగేసి కాపులచ్చిమి ఓటల్లో కాఫీపోయించుకుని తాగేసి వస్తానని గేలిచేస్తిరి. నావేపువాళ్లతో చెప్పి నవ్విత్తిరి. ఇప్పుడదే మనిషినిగా. "అలాయింకా పాతవిషయాలన్నీ ఏడవసాగింది.

'అవన్నీ గుర్తుచేస్తూ కూచుంటే ఆలస్య మౌతున్నది. అన్నంతిను. అని పళ్లెంలో అన్నీవుంచి తెచ్చి యెదుటవుంచి కూలేశాడు పెళ్లాన్ని. తలపట్టుకుని నోట్లో కూరసాగాడు. నెట్టేస్తున్నది.

" వుద్యోగం మానిప్పిస్తిరి? "

అదేం వుద్యోగం ? వేదపాఠశాలా వైస్ప్రిన్స్పాల్ పెళ్లాంటి పిస్తా? నవ్వరూ? జరుగుబాటుకోసం మీనాన్న నిన్నావుద్యోగంలో యిరికించాడు. ఇపుడు జరుగుబాటుండె, తల్లివైతివి. సంసారం దిద్దుకు పోవాలి.

దిద్దుకుపోతుంటే లోభిఅనీ, సోమరిఅనీ ప్రచారం చేసింది చాలక పోతలు పెట్టారు మీ అమ్మ. మీకానాడు సన్మానసభ జరుగుతుందని మీరురాలేదు. సన్మానం లేకపోగా అల్లర్ల

జరిగి మీరూ అల్లర్లలో పాల్గొన్నారనీ పోలీసుమీద చెయ్యిచేసుకున్నారనీ, తుపాకీ లాక్కున్నారనీ అరెస్టయినారని తెలిసింది.

"మరునాడవన్నీ నిజం తెలియగానే విడుదలైనాను వచ్చేశాగా."

వచ్చారుగానీ యేం జరిగిందీ చెప్పితే, కోపమొస్తే మా అమ్మకు వళ్లూపై తెలియదు. ఆవిడకి కోపంతెప్పించావు కాబోలు అవిడకసలే రక్తపోటున్నాది దానికితోడు నువ్వు ఉద్రిక్తత కలిగించావు. అణిగివుండలేవూఅని నాజుట్టుపట్టుకువంచి రెండు గుద్దులు వేశారుమీరు. యెందుకు వెళ్లాలి. తనకూతుర్ని పిలిపించుకోమనండి. అవసరానికినేనూ, ఆదరించుకోటానికి కూతురూనా, కడుపుపోయి స్రావం ఆగక, లేవలేక, రక్తపోటుపడిపోయి పడిపోతున్నా జాలేమీలేక గేలిచేశారుమీరు. యేదైనా సాయంచేశారా?

మా అక్కమ దాని మామగారుకొట్టాడు. అది యేడిచి మొగుడితో చెప్పుకున్నది. 'యేదీ నాయెదట కొట్టమను అన్నాడట మగడు. 'చాల్లెండి మీ యెదటగూడా దెబ్బలు తినాలానేను? మీనాన్నలో సగంలేరు మీరు. అని కళ్లుతుడుచుకుని నవ్వింది టఅక్క.

'పోనీ తప్పులు మావేనని అంటానులే బయలుదేరు, బండీ వచ్చేస్తున్నది, అదుగో యెద్దులమెళ్లో గజ్జెలు చప్పుడౌతున్నాయి వాళ్ళను వాకిట్లో నించోబెట్టరాదు అని చేయీ మూతీకడిగి సంచీచేతికిచ్చాడు. దానిలో రెండుచీరలూ రెండు జాకట్లూ, తువాలు, సబ్బు, అద్దం, దువ్వెనా వున్నాయి. శ్యామల రెక్కపట్టుకు లాక్కెల్లాడు.

శ్యామల తలముడేసు కున్నది. వీధిలోకి తెచ్చేశాడు భార్యని. బండీవచ్చి నిలబడింది. అందులో ఉన్న సుజాతా, ఆమెతమ్ముడు చిన్నశర్మా శ్యామలను మొగుడు సంచీ బండిలో ఉంచాడు. ఉత్తరీయం సద్దుకుంటూ నిలబడ్డాడు.

శ్యామల అటుతిరిగి కొంగుతో మొహం అద్దుకున్నది. బండి సాగిపోయింది.

"ఊరుకో శ్యామలా! యేంచేస్తాం? పిల్లవాడికి అయిదో నెల వచ్చాక వస్తానని చెప్పివస్తే వింటేనా మాఆయన, నెల వెళ్లగానే బండిపంపేశారు. పోనీ తాను వచ్చారా? అదీలేదు. పక్కింటి చయనులగారి భార్యను హాస్పటల్లో చేర్పించాలని బండినాలన్నారుట. వచ్చేటప్పుడు ఖాళీబండీయే, దాన్లో వచ్చేయ్, మా అమ్మ నీపిల్లలకు చేయలేక పోతున్నాది. అని ముందే చయనులు కొడుకు వేదపాఠశాలలో చదువుతున్నాడు వాడిచేత కబురు అందించారు. వాళ్ళమ్మకి అదే మాఅత్తగారికి ఒగర్పూ అయాసమూ తనపిల్లలకే తాను చేయలేక పోయేదిట. అని శ్యామల వీపుమీద రాచింది సుజాత.

"మాఅబ్బాయికి అన్నమన్నా పెట్టలేదు సుజాతా! ఇంటికొచ్చి నేనుకనపడక యేడుస్తాడు. అయిదోయేడే తరిమేశారునన్ను బండిలోకి అని కళ్లు వత్తుకున్నది శ్యామల

2

శ్యామలమామగారు సన్యసించి అయిదేళ్లయింది శంకర మఠంలో వుంటాడు. ఇంటినించి భిక్ష తీసికెళ్లాలి. ఆయన

శంకరభాష్యం చదువుతాడు, అడిగినవారికి సంస్కృతం నేర్పు తాడు. అనుష్ఠానాలు నేర్పుతాడు యోగం నేర్పుతాడు. యేమీ తీసుకోడు ప్రతిఫలంగా. పనులన్నీ తానే చేసుకుం టాడు. సౌందర్య లహరిలో ఒక్కొక్క శ్లోకం ఒక్కొక్కరాగంలో రోజుకోటి పాడుతాడు. శ్రీ విద్యనుగురించి వివరిస్తాడు శిష్యులు భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారు శంకరానంద స్వామి అని పేరుపెట్టారు.

ఆయనలో విశేష మేమిటంటే విన్నది ఒక్కసారికే గుర్తు ఉంటుంది, మళ్లా అంతాచెప్తాడు, అటువంటి వ్యక్తిని ఏక సంధాగ్రాహి అంటారు, గీతం, కీర్తన, శ్లోకం, గణితం ఒక్క సారిచాలు విన్నాడంటే మళ్లా అంతా చెప్పేస్తాడు కథఅయినా పరవాలేదు, ఆ విశేషంచూసి ఆనందిద్దామనివస్తారు కొంతమంది విద్వాంసులూ, పండితులూ, వాళ్ల ఉత్సుకతను తృప్తిపరుస్తా డాయన. బాగా కాలక్షేపమౌతుంది. ఎవరైనా యేదైనా పాదాలవద్దవుంచినా శివుని ముందుంచుతాడు, పిలిచినా యెవ రింటికీ భిక్షకి వెళ్లడు ఒకపండితుడు ఆయన నియమాలు గమ నించి చొరవ తీసుకొని అడిగాడు.

"యెందుకంత కఠిన నియమాలు పెట్టుకున్నారుస్వామీ! బతిమాలినా భిక్షకువెళ్లరు దానివల్లేదైనా లబ్ధి వున్నదా?"

వున్నది వాకు తెలియకనా అడుగుతున్నారు? వారిచ్చిన భిక్ష రుచిగావున్నదనుకోండి జిహ్వలొంగదీస్తుంది వాళ్లు మళ్లా పిలుస్తారేమోనని యెదురు చూస్తాను. ద్రోణాచార్యుని తండ్రి తన యింట్లోసంబరాలు మూజురోజులకు సరిపోయేవే వుండనిచ్చేవాడట యెక్కువవుంటె లేనివాళ్లకి పంచేసే

దాడుట, దాచుకోవాలి, కూడబెట్టాలి, అనే స్వభావానికి లోనుగాక అరికట్టాలని ఆయన ఆశయమంట, అలాగే త్యాగరాజస్వామి రాజాదరణను నిరాకరించాడు. ఒకసారి ఆవైభవం అనుభవిస్తే, నాదోపాసన తగ్గిపోయి వైభవాన్ని అనుభవించాలని కోరిక బలవత్తర మౌతుందని ఆయన వుద్దేశ్యంట, "అని నవ్వు చిందించాడు.

"ఇంటికివెళ్ళి తినివస్తే యేమౌతుంది? "

"సన్యసించినవాడు భార్యను చూడరాదు. యెవరూ చూడటం లేదనే ఆలోచన వస్తుంది ఇంద్రియాలు గెలుస్తాయి.

శామల స్నానంచేసి వంటచేసి అత్తగారికన్నీ అమరుస్తున్నది. చాకల్ది అన్నీతోమి బోర్లిస్తున్నది. బట్టలుతికిపిండి, మెలిబెట్టి, పీటమీదుంచింది. మంచిసరసం తెలుసు షోకు చేసుకుంటుంది.

"మీరెందుకొచ్చినారు శామలమ్మగారు? వేచేస్తున్నాగా? అని నవ్వుతుంది.

"వంటచేసి భోజనం తినిపించమని మా అయన పంపించాడు. అత్తగారికి పక్షవాత మొచ్చిందని చెప్పాడు. అంటుండగానే చాకలిది బాగానవ్వింది.

" ఆహాహా! అది పక్షవాతం గాదమ్మగారూ! మీ అత్త ముసిలి అయింది. బొమికలు అరిగిపోయినాయి. మెత్తబడిపోయినాయట. బలంలేక వూగిసలాడుతూ కదిలిపోతూ పడివుంటుంది. వైద్యుడు చెప్పినాడు. మందిప్పిస్తున్నారుగా? అన్నది.

అది పని చేస్తున్నంతసేపూ బావగారు మురారి "బుల్లీ బుల్లీ! "అని పిలుస్తూ గదిలో యేవోపని చెప్తూ వుంటాడు.

అత్తగారు " బుల్లాం! బుల్లాం! " అనిపిలిచి, చిటికెన వేలు చూపించి తలూపుతుంది రమ్మని.

చాకలి బుల్లెమ్మ నవ్వుతుంది ఇవ్వాడేగా తీసికెళ్లితెచ్చి నాను, ఇల్లుచిమ్మద్దా? అని నడ్డినచెయ్యివుంచుకుని, యెదురుగా నిలబడి కోడల్నెందుకు రప్పించినావు? నేనుకారందంపి, తోడి, గిన్నెలోపెట్టిస్తే వంటింట్లో అటకమీదెట్టు అంటివి. కాపీగింజలు వేయించి దంచిపొడిచేసి సీసాలో పోసిస్తే ఆసీసావట్టుకెళ్ళి జాడీలమధ్య పెట్టుకుంటివి. అవి పనికొచ్చినవ్వాడు ఒణ్ణంపనికి రాదా? " అని నవ్వి వెళ్లిపోతుంది.

పొగసరి బుల్లెమ్మ మంచిచీరా రవికాకట్టి, కొప్పుపెట్టి, గిన్నెలు తోమి బోర్లిస్తూ జాగర్తగుండు శామలమ్మా! నీబావ గారికి వయసులోవున్న అడది కంటబడగానే మీసం మీదికో చెయ్యీ మరోచోటికి మరోకెయ్యీ పోతాయి. అని అభినయిం చింది.

శామల దాని అభినయంచూసి నవ్వింది.

"పక్కదుఃలిపి వేయలేదు బుల్లీ! అని మురారి బెడ్‌రూమ్‌లో పని చూపించాడు వెళ్ళి ఆపనిచేసి డబ్బుకావాలని అభినయిం చింది. అదిచేతిలో పడలేదని మురారిని తోసి నెత్తినకొట్టి వెళ్ళి పోయింది.

శ్యామలబిక్ష తీసుకుని ప్లాస్టిక్‌బుట్టపట్టుకుని శంకరమఠాని కెళ్ళి, స్వాములవారిచేత బిక్షతినిపించింది. మఠం ఆవరణలో పక్కగావున్న బోరింగ్ పంపువద్ద అన్నీ కడిగి మళ్లాబుట్టలో పెట్టుకు వస్తుంది. చాకలికి పనిఅయితే రాత్రిళ్లు తోడువస్తుంది. పనివున్నదిఅని చెప్పి పోతుంది. రాదు.

శ్యామలకి అనుమానంగా వుండి వెనక్కుచూస్తూ యిటూ అటూ చూస్తు వెళ్లింది. దీపస్తంభంనీడలో నిలబడివున్న బావ గార్ని గుర్తు పట్టింది చాకలి బుల్లెమ్మమాటలు హెచ్చరికలు, చెవిలో మోగాయి, రాత్రి ఫలహారం తీసికెళ్ళడానికి శిష్యుడు గాని, భక్తుడుగాని రాలేదు. శ్యామలే రెండుపూటలా తీసికెళ్లాల్సి వస్తున్నది. మెట్లుదిగి యింటిముఖం పట్టింది. మనిషి అడ్డం వచ్చి దోవయివ్వలేదు. మబ్బువేసింది. గాలి వీస్తున్నది. మెరుపు లొస్తున్నాయి. వురుములు ఒకటీఅరా వినబడుతున్నా యి. సగందూరం వచ్చేసింది యింకా సగందూరం నడవాలి.

మెరుపుబాగా మెరిసింది. ఆ వెలుగులో దట్టమైన కను బొమ్మలూ, గుబురుమీసం, మీసంలో వేలుదూర్చి గోక్కుంటూ ధోవతీ దిద్దుకుంటున్న మనిషి చాలాదగ్గరగా కూడానడుస్తున్నా డనిచూచి, పరుగెత్తివచ్చి యింట్లోపడింది. సమయానికి అత్త గారు కోడల్ని పిలుస్తున్నది. బుట్టకిందవుంచి అత్తవద్దకెళ్ళింది. “బుల్లెమ్మ రాలేదత్తయ్యా, వాళ్లాయన వూరెళ్లాడుట. గుడ్డ లిస్త్రీచేసి రేపిచ్చేయాలిట వాళ్లాయన పెళ్ళికిహాజరై తలంబ్రాల బియ్యమూ, కట్నమూ తెచ్చుకోవాలిట మునసబుగారేమో అప్పుడే జవానును రెండుసార్లుపంపాడట అంటుండగా మురారి వచ్చేశాడు.

"ఒక్కత్తెనూ వెళ్లిరాలేను. తోడురమ్మంటే వెళ్ళాను. అదీతప్పే. నామీదనేరం మోపుతున్నదా? దీనితల్లీ ఖుదీ ప్రతీ మగవాడినీ వంచించి వీధినబెట్టుతారు. దానిమాటలు నమ్మావా నువ్వూ? అని కళ్లుపెద్దవిచేసి అడిగాడు. తల్లి చూస్తూ వుండి పోయింది.

ఆయన తనగదిలోకి వెళ్ళాక అత్తగారులేవటానికిసాయం పట్టింది.

## 3

రోజులు దీర్ఘంగా గడుస్తున్నాయి. అత్తగారికి కాళ్ళు బలపడి తనపన్లు తాను స్వయంగా చేసుకో గలుగు తున్నది.

శ్యామల పళ్లబిగువుమీద రోజులు నెట్టుతున్నది. విశ్వపతి వచ్చి తీసికెళ్తాడని యెదురు చూస్తున్నది. తానువచ్చి రెండోనెల సగపడింది. యెవరూ చూడకుండా ఓకార్డువ్రాసి "మీఅమ్మకు నయమైంది." అనివ్రాసి పోస్టుడబ్బాలో పడేసింది కాని విశ్వపతి రాలేదు. జవాబు లేదు. చేతులోడబ్బూ లేదు. యెవర్నూ తోడువచ్చేట్టూలేదు. నడిచి వెళ్ళచ్చు.

ఆరోజు స్వాములవారిచేత భిక్షతినిపించి, తనగోడు చెప్పుకున్నది స్వామి నిర్లిప్తంగా చూశాడు.

"నేను సంసారవిషయాల్లలో కల్పగజేసుకోరాదుఅన్నాడు" గిన్నెలు సద్దుతూ కళ్లు తుడుచుకున్నది శ్యామల.

"భక్తులెవరైనా ఆవేపు వెళ్తుంటే, నిన్ను తీసికెళ్తారు. వెల్లువుగాని." అని మెల్లిగా అని పడుకున్నాడు.

మళ్లా వారం గలిచింది. చాకలి యివాళ వస్తానన్నది గానీ రాలేదు బిక్షతినిపించి, అన్నీ కడిగి బుట్టమూసి పట్టుకుని మెట్లు దిగుతున్నది శ్యామల, రాత్రి తొమ్మిదైంది. మనిషిఅడ్డ మొస్తున్నాడు.

మీద చేతులు పడగానే విదిలించి అరిచింది శ్యామల. అడుగుల చప్పుడు, చాకలి బుల్లెమ్మ దానిమొగుడు రామిగాడు పొలంలో పనిచేసే కూలీలు, ఆడకూలీలు, జీతగాళ్లు వచ్చిపట్టు కున్నారు. చీకటిగా వున్నది. మబ్బువేసింది, చినుకులు టప టప పడుతున్నాయి.

మురారి తిరగబడి గుంజు కుంటున్నాడు. దెబ్బలు విన బడుతున్నాయి. తిట్లు.

"ఇట్లెంత మందిని పడ్తవూ. ఇదివరకోసారి బుద్ధిసెప్పి నాము. బుద్దిగలిగి మసులు కుంటావనుకున్నాము. వూర్లో సగం భూమి మీదేనని భరోసా? జాగర్త. యూనియన్ యేర్ప డింది, నీకు తెలీదేమో, నీ సొంత యెగసాయం నువ్వూ, కూ లీలు స్ట్రైక్ చేస్తే పక్కవూరి కూలీలు వలకరు. పంటలు పాడౌ తాయి. కోతల కెవరూఅందరు. అని కొట్టుతూ లాక్కెల్లారు.

శ్యామల అదిరే గుండెలతో, అడుగులు తడబడుతూ యిల్లు చేరింది. గదిలోదూరి తలుపేసుకున్నది. మాటలు వినబడు తున్నాయి.

"వాడిని వదిలేయండి. పోలీసులకిరిపోర్టిస్తా," అంటున్న దత్తగారు.

"మేముఁ యివ్వగలం రిపోర్టు. ఒక కోడలిమీద కట్టె విసర్జించంపి, మాయమాటలు చెప్పి పోలీసుల్ని వంచించారు, ఈమాటు మాయమాటలతో రెండోకోడల్ని తెప్పించి కొడుక్కి అందిస్తున్నావు. ఊరు గొడ్డుపోయిందా? విస్సన్న నీమాటలు నమ్మతాడని పోలీసులూ నమ్ముతారా? మేమంతా బైటపెట్టే స్తాం పిలిపించావంటే. అని వెళ్ళిపోయారు.

తెలతెలవారుతుండగా తలుపు తీసింది శ్యామల చాకలి బుల్లెమ్మ వీధిచిమ్మి కళ్లాపి చల్లుతున్నది.

విశ్వపతి వచ్చాడు.

చాకలిది నిలబడి నోటిమీద చెయివేసుకున్నది.

"అదెబ్బలేంటి? గడ్డలకి రక్తమేమిటి? విస్సన్నబాబూ? కొట్టారా? కొట్లాటలో తలదూర్చావా? యేంజరిగింది? " అనడిగింది.

విశ్వపతి జవాబివ్వలేదు. శ్యామలయేడ్చి మొగుడిని లోపలికి తీసికెళ్లింది. స్నానంఅయి పొడిబట్టలుకట్టి బయటికొస్తే జనంఅందరూకలిసి శంకరమఠాని కెళ్లారు. స్వాముల వారు, స్నానంచేసి పొడిధోవతి గట్టి నిలబడి వున్నాడు.

స్వామీ! ఇల్లు దిద్దుకోక ఆసన్యాస మెందుకు? "అన్నారు.

"అలివిగాలేదు అమాయకుడా! భగవంతునికి వదిలేశాను. నేనుభగవంతుని పాదాలమీద తలవుంచాను. మీరంతా భగవత్ స్వరూపులే. బుద్ధిచెప్తూనే వున్నారుగా, చూస్తూవుండిపోలేదే. వినబడదా? అన్నాడు నవ్వుతూ.

"విశ్వపతిని విద్యార్థులు చితకబాదుతుంటే కాపాడితెచ్చాము. ప్రెసిడెంట్ యెన్నికలు జరుగుతున్నాయి. శత్రుపక్షం ప్రచారం చేస్తున్నాడని." అంటుండగా విశ్వపతి. "నేనెవరి పక్షం ప్రచారం చేయబోలేదు. కొట్లాట కత్తులదాకా వచ్చింది. పొడుచుకుంటున్నారని అడ్డం వెళ్లాను, అరిచి ఆపాను. ఒక స్టూడెంట్‌కి పొట్టమీద తాకనేతాకింది, కూలాడు. చచ్చాడని భయపడి కత్తి నాచేతిలో ఉంచి పారిపోయాడా స్టూడెంట్, పోలీసులా వార్త అందుతూనేవచ్చి నన్ను పట్టుకున్నారు. దెబ్బతిన్న అబ్బాయి హాస్పటల్‌లో బెడ్‌మీదఉండి అంతాచెప్పాడు. వీళ్ళు నన్ను వదిలించి తెచ్చారు." అని దణ్ణం పెట్టాడు.

దూరంగా స్తంభాని కానుకుని నిలబడివున్న శ్యామల వద్దకువెళ్ళి, "పోదాం, "పోదాంరా. అబ్బాయి నీకోసం బెంగపెట్టుకుని మంచం మీదున్నాడు. పక్కింటామె నుంచివచ్చాను అని చెయ్యిపట్టుకుని యింటికి తెచ్చాడు.

తల్లి ఘొల్లుమని నేరాలు సాగించింది. శ్యామల తన సంచీలో రెండుచీరలూ జాకట్లూ తువాలుసద్దింది. విశ్వపతి స చీ అందుకుని, శ్యామల చెయ్యిపట్టుకుని, మెట్లుదిగుతూ తల్లితో అన్నాడు.

"మరోసారివచ్చి వింటాలే అమ్మా! బాగావల్లెవేస్తూవుండు మరచి పోతావేమో. !"

బండిచెన్న కేశవులు బండి తెచ్చాడు.

"యెక్కు యుస్పపతీ! అన్నాడు.

ఇద్దరూ యెక్కారు. బుల్లెమ్మవచ్చి కళ్లు తుడుచుకుని, పూలున్న బుట్ట అందించింది శ్యామలకి.

()o()o()